ప్రజాశక్తి

ఆదివారం 9 జులై 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సమావేశంలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య, తదితరులు

రేపు ఆర్‌బికెల వద్ద ధర్నాలు

ప్రజాశక్తి-గుంటూరు

రైతుల స్థానిక సమస్యలను పరిష్కరించాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని 10వ తేదీన ఆర్బికేల వద్ద ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం గుంటూరులోని రైతు సంఘం కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాల నుంచి మార్కెట్ వరకు వ్యవసాయానికి సంబంధించి అన్ని సమస్యలను ఆర్‌బికెల ద్వారా పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందనీ, కానీ ఇంతవరకు ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని, అన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఖరీఫ్ మొదలైనప్పటికీ అర్‌బికెల్లో అవసరమైన విత్తనాలు అందుబాటులో లేవని, అదేవిధంగా భూ సర్వేలో రైతుల భూముల విస్తీర్ణం గురించి గందరగోళం సృష్టిస్తున్నారని తెలిపారు. అన్ని రకాల పంటలకు బీమా వర్తింపజేయాలని, ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసినా నామమాత్రంగానే ఇస్తున్నారన్నారు. అర్హులైన అందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. అమూల్ పేరుతో మన రాష్ట్రంలోని సహకార డైరీలను దెబ్బతీసే విధంగా, వచ్చే లాభాలను పూర్తిగా గుజరాత్ కంపెనీలకు చెందే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండటం అన్యాయమన్నారు. ఇక్కడి రైతుల ప్రయోజనాలు దెబ్బతీస్తూ, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే చర్యలు మానుకోవాలన్నారు. అదే విధంగా గుంటూరు ఛానల్ కోసం జరిగే ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ, నిధులు ఇచ్చి పనులు ప్రారంభమయ్యే దాకా పోరాటం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జొన్నా శివశంకర్, కంచుమాటి అజయ్‌కుమార్, నాయకులు కొత్త వెంకటశివరావు, కె.పూర్ణయ్య పాల్గొన్నారు.

రేషన్‌లో కంది పప్పు మాయం

- మార్కెట్‌లో రూ.170కి పెరిగిన ధర
- రెండు నెలల్లో రూ.70 పెరుగుదల
- చలనం లేని యంత్రాంగం
- అల్లాడిపోతున్న సామాన్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ప్రజలకు నిత్యావసర వస్తువుల్లో అత్యంత ముఖ్యమైనవాటిల్లో కందిపప్పు ప్రధానమైంది. గత కొన్ని నెలలుగా రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు సరఫరా నిలిపివేశారు. బహిరంగ మార్కెట్‌లో రోజు రోజుకు ధరలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రేషన్ వాహనాల ద్వారా నాలుగు నెలల క్రితం వరకు అసంపూర్తిగా ఇచ్చే వారు. సరుకు తక్కువగా వచ్చిందని ముందు వచ్చిన వారికిముందు ఇచ్చి తరువాత అయిపోయాయని సమాధానం వచ్చేది. మూడునెలలుగా ఉమ్మడి జిల్లాలో రేషన్‌సరుకుల్లో కందిపప్పు సరఫరా పూర్తిగా నిలిపివేశారు. బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధర పెరుగుతున్నా ప్రభుత్వం ప్రత్యామ్నాయంపై దృష్టిసారించడం లేదు. 2017-18లో కందిపప్పు ధర రూ.200కి చేరిన సమయంలో టిడిపి ప్రభుత్వం రాయితీపై కిలో రూ.40 కి అందించింది. ఇదే ధరకు వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రెండేళ్లు కొనసాగించారు. 2021లో రేషన్ కందిపప్పుధరను రూ.67కి పెంచారు. వాహనాలద్వారా సరఫరా కూడా పూర్తిస్థాయిలో చేయలేదు. గతేడాది కాలంగా అరకొరగానేసరఫరా జరిగింది. మూడు నెలల నుంచి పూర్తిగా నిలిపివేశారు. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో పెరిగిన ధరలపైనా ఉన్నతాధికారులు స్పందించడం లేదు. రెండు నెలల క్రితం వరకు రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.100 పలికిన కందిపప్పు గత నెలలో

2 లో

మాట్లాడుతున్న డి శివకుమారి, పక్కన జి విజయ్‌కుమార్

విద్యుత్ ఛార్జీలు తక్షణం తగ్గించకుంటే

ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే విద్యుత్ ఉద్యమంతో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్దె దింపుతామని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి హెచ్చరించారు. స్థానిక గాంధీ పార్కు వద్ద పౌర హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి చేపట్టిన రీలే నిరాహార దీక్షలు శనివారం 4వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో విజ్ఞాన కేంద్రం కార్య నిర్వాహక కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్, సిపిఎం నాయకులు పెద్దిరాజు, ఆంజనేయులు, కొమ్ముల నాగేశ్వరరావు, సుబాని పాల్గొన్నారు. దీక్షలను సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలతో ప్రజలను దోచుకుంటుందని బాదుడే బాదుడు అంటూ అపహాస్యం చేసిన జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత అతి తక్కువ కాలంలోనే వివిధ చార్జీల పేరిట11 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన చరిత్ర వైసిపికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే బషీరాబాద్ తరహాలో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ కేంద్ర

2లో

రైతులకు నాసిరకం నారు అమ్మితే చర్యలు

నర్సరీలు పరిశీలించిన పల్నాడు జిల్లా ఉద్యానశాఖ అధికారి బి.జె.బెన్నీ

ప్రజాశక్తి - విజయపురి సౌత్

రైతులకు నాసిరకం నారు అమ్మకుండా, నర్సరీ యజమానులు నర్సరీ చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిచో చర్యలు తీసుకుంటామని జిల్లా ఉద్యాన శాఖాధికారి బి.జె.బెన్నీ అన్నారు. శనివారం మాచర్ల మండలం కొత్తపల్లి, దుర్గి మండల పరిధిలో ఉన్న షెడ్ నెట్ నర్సరీలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవా లన్నారు. నర్సరీ లైసెన్స్ కోసం షెడ్ నెట్ చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్టుతో రక్షణ కల్పించాలన్నారు. షెడ్ నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి ఉండాలన్నారు. షెడ్ నెట్ హౌస్‌లో పైన ఉన్న నెట్‌కు గాని లోపలివైపు నెట్‌కు కీటకాలు లోపల ప్రవేశించకుండా చూసుకోవాలన్నారు. మిరప విత్తనాలను కోకోపిట్ ఉన్న ట్రేలలో నాటి వాటిని ఎత్తైన మడులపై అమర్చాలన్నారు. నర్సరీ యజమానులు విత్తనాన్ని కొనుగోలు చేసినప్పుడు విత్తన రకము, లాట్ నెంబరు, కంపెనీ యొక్క లేబుల్ ని గమనించి

2లో

2లో

10,11 తేదీల్లో అంగన్వాడీల 36 గంటల ధర్నా

టిడిపిలో 'షోకాజ్' అలజడి

2లో

అగ్రీ ల్యాబ్‌తో నకిలీల ఆటకట్టు

అగ్రి టెస్టింగ్ ల్యాంబ్ ప్రారంభించిన మంత్రి అంబటి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్, తాడికొండ

ఆరుగాలం శ్రమిస్తున్న రైతుకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో ఒక్కోసారి తీరని అన్యాయం జరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. శనివారం సత్తెనపల్లి మార్కెట్ యార్డు సమీపంలో రూ.55లక్షలతో నిర్మించిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నాణ్యత పరీక్ష ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. తాడికొండలో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను, పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగ శాలను జడ్‌పి చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా ప్రారంభించారు. సత్తెనపల్లి ల్యాబ్ ప్రారంభ అనంతరం మంత్రి మాట్లాడుతు అనుమానం వచ్చిన వెంటనే రైతులు అగ్రి ల్యాబ్‌లో పరీక్షించుకొని సరైన ఫలితాలు తెలుసుకోవడం ద్వారా నకిలీలకు చెక్ పెట్టవచ్చునన్నారు. ఆర్‌బికెలకు సరఫరా చేసే విత్తనాలు, ఎరువుల నాణ్యత కూడా ఈ ల్యాబ్ లలో పరిశీ లించి రైతు లకు అంద జేస్తారని తెలి పారు. కార్య క్రమంలో వివిధ శాఖల ధికారులు పాల్గొన్నారు.

రైతులకు నాసిరకం నారు అమ్మితే చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదు లను భద్రపరచుకుని నర్సరీ రిజిస్టర్‌లలో నమోదు చేసుకోవాలన్నారు. కొత్తగా షేడ్ నెట్ నర్సరీలు వేసిన వారు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన నర్సరీలు ఉన్నట్లయితే ఆ నర్సరీ యజమానులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకొని వారి యొక్క లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు. రైతులకు నాసిరకం నారు అందించిన ఎడల అటువంటి నర్సరీలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అధిక ధరలకు నారును రైతులకు విక్రయించిన ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా మిరప నారును విక్రయించే నర్సరీలపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు లైసెన్స్ లేని నర్సరీలకు మరియు రిజిస్టర్లు లేని నర్సరీలకు నోటీసులు అందజేసినారు. కార్యక్రమంలో మాచర్ల ఉద్యాన అధికారి యన్.సురేష్, నర్సరీ యజమానులు, రైతులు విహెచ్‌ఎ తులసి నాయక్, పాల్గొన్నారు.

ఉద్యమం ఉధృతం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం తీసుకు వచ్చిన విద్యుత్ సంస్కరణలు వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత ఉత్సాహంగా వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడానికి చేస్తున్న ప్రయత్నాలు కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ సానుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయ మోటార్లకు మీటర్లతో పాటు గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అదాని సంస్థకే అప్పచెప్పారని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తనపై ఉన్న కేసుల నుండి బయటపడడానికి అత్యుత్సాహంతో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఒప్పుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రక్రియను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైసిపి ప్రభుత్వం ప్రజా ఆగ్రహాన్ని చూడకముందే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ప్రజలు చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.వేంకటేశ్వర రాజు, ఎం. రాంబాబు, ఎం. సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి బాషా తదితరులు పాల్గొన్నారు.

10,11 తేదీల్లో అంగన్వాడీల 36 గంటల ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10,11 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు కోరారు.ఈ మేరకు శనివారం తుళ్లూరులో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగ్యరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాబోయే ముందు తెలంగాణ రాష్ట్రంలో కంటే అంగన్వాడీలకు వెయ్యి రూపాయలు అదనంగా జీతం చెల్లిస్తానని, వాళ్ల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోగా గృహనిర్బంధాలు పెరిగాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధాలకు స్వస్తి పలికి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్,పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.10,11 తేదీల్లో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు ప్రతి అంగన్వాడి కార్యకర్త, ఆయా తప్పనిసరిగా రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తుళ్లూరు సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు స్వర్ణలత, రజిని,తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపంగా గుంటూరు : మహమ్మద్ నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పట్నం బజార్ ప్రాంతంలో సంగడి గుంట కబాడిగూడెం ప్రాంతంలోశనివారం టిడిపి తూర్పు నియోజక వర్గం ఇన్‌ఛార్జి మహ్మద్ నశీర్ పర్యటించారు. కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరం లో ఉన్న ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని మురికి కుపంగా మార్చారని నసీర్గారితో వద్ద స్థానికులు, మహిళలు వాపోయారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు గుంటూరు తూర్పు ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తు సమస్యలను పరిష్కరించకుండా, పారిశుధ్యాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చెయ్యడం తగదని, మేయర్, శాసనసభ్యులు కమిషనర్ వర్గ పోరుకు ప్రజలు బలి అవుతున్నారని నసీర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ వహీద్, బ్రహ్మసాని శ్రీనివాస్, కొనకల్లా సత్యమ్, తళ్లం శేఖర్, ఎండీ, ఆఫ్జల్, నరేంద్ర ఏలూరి, అరవపల్లి శ్రీనివాస్, చక్రదర్, ఖలీల్, మామిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార మెళుకువలను తెలుసుకోండి

రైతులకు మార్కెటింగ్ శాఖ ముఖ్యకార్యదర్శి సూచన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రైతులు పంటమార్పిడి విధానం పాటించాలని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. శనివారం లాంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రైతు దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రైతులు కేవలం వ్యవసాయానికి పరిమితం కాకుండా మార్కెట్‌లో వస్తున్న మార్పులు, ఉత్పత్తులు వచ్చే డిమాండ్, వ్యాపార మెళు కువలను కూడా తెలుసుకుని అందుకు అనుగుణంగా సేద్యంలో మార్పులు చేసుకోవాలన్నారు. ఉద్యాన పంటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను సాగుకు మొగ్గుచూపాలన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజర్సుగా ఎదిగి ఉత్పత్తుల విక్రయానికి అందరూ సంఘటితం కావాలన్నారు. రైతులు ఒకే పంట కాకుండా ఐదారుపంటలను పండించాలని కోరారు. తొలుత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి నివాళి అర్పించారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించారు. విశ్వవిద్యాలయం ఆవరణలో మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విసి ఎ.విష్ణువర్ధన్ రెడ్డి, విస్తరణ డైరక్టరు ప్రశాంతి, వివిధ విభాగాలకు చెందిన ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎ.త్రివిక్రమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతులను సన్మానిస్తున్న చిరంజీవి చౌదరి

అద్భుత పాలన కాదు...అధ్వానం : నాదెండ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ చాలా అధ్వానంగా మారిందని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు నాదెండ్ల మనోహర్ అన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ స్థానిక వేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్త చందు సాయికుమార్‌ను శనివారం ఆయన పరామర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అద్భుత పాలన అందిస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి జగన్ ఎన్నో ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అన్నితరగతుల ప్రజలు అనేక సమస్యలతో సతమతవుతున్నారని అన్నారు. ప్రధానంగా నిరుపేదలు,ఏ ఆదరణ లేని వారి గురించి వాలంటీర్లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు అసలు పట్టించు కోవడం లేదన్నారు. ఎంపిక చేసిన సంక్షేమ పథకాలు కొందరికి ఇచ్చేసి చేతులు దులుపుకొంటే సరిపోదని ప్రజలకు నిత్యం ఎదురయ్యే ఎన్నో సమస్యలను పరిష్కరి ంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్పందించే వ్యవస్థ లేదన్నారు.

:చెక్కు అందిస్తున్న నాదెండ్ల మనోహర్

టైపిస్టులను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

టైపిస్టు అండ్ స్టేనోగ్రాఫర్స్ సంఘం గుంటూరు జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బి.విజయ్‌కుమార్ అధ్యక్షతన జిల్లా పరిషత్ హాల్లో శనివారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.మోహన్ గోపాలకష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సి.శంకర్‌నాయక్, రాష్ట్ర కోశాధికారి, బి.సురేష్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి వాణిశ్రీ పాల్గొన్నారు. సంఘ సభ్యులు విశ్వరూపాచారి మరణానికి సమావేశంలో సంతాపం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ టైపింగ్ అర్హతకు బదులు, కంప్యూటర్ ప్రొఫిసియన్సీ టెస్ట్ నిర్వహించి టైపిస్టులందర్నీ క్రమబద్ధీకరించాలని కోరామని, ప్రభుత్వం అందుకు సానుకూలంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గుంటూరు జిల్లాలో జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ కృషి వల్ల 2023 జూన్‌లో 8 మంది ఆఫీస్ సబార్డినేట్‌లకు టైపిస్టులుగా పదోన్నతి కల్పించారన్నారు. జెడ్పీ ఛైర్‌పర్సన్‌కు, జెడ్పీ సిఇఒకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సూరిబాబు తదితరులు ప్రసంగించారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ నాయకులు

రేషన్‌లో కంది పప్పు మాయం

(మొదటిపేజీ తరువాయి)

రూ.120 నుంచి రూ.130కి పెరిగింది.గత వారం రోజుల్లో ఈధర రూ.160 నుంచి రూ.170కి అమ్ముతున్నారు. ప్రభుత్వం పర్యవేక్షణ, నియంత్రణలేకపోవడంతో గత మూడునెలల కాలంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన నిల్వ చేసిన కందిపప్పును అధిక ధరలకు అమ్ముకుంటూ వ్యాపారులు సొమ్ముచేసుకుంటున్నారు. దీంతో మార్కెట్లో పెరుగుతున్న ధరలతో సామాన్యుడు అల్లాడిపోతున్నారు. జిల్లాలో ఉత్పత్తి అయిన కందులు ఇతరజిల్లాలకు ఎగుమతి అయ్యాయి. దీంతో ప్రస్తుతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్టు వ్యాపారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, మహారాష్ట్రలో కంది సాగు అధికంగా వుంటుంది. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లో పరిమితంగా సాగు జరుగుతోంది. గత రెండేళ్లుగా కందికి గిట్టుబాటు ధరలు లేకపోవడంతో సాగు క్రమేణా తగ్గిపోతూ వచ్చింది. గతేడాది దేశంలో 43.4 లక్షల టన్నుల కందులు పండించగా, మరో 15 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నారు. అయితే, ఈ ఏడాది మాత్రం దిగుబడి 38 లక్షల టన్నులు దాటలేదు. దీంతో కంది సాగు అధికంగా ఉన్న బర్మా, సౌత్ ఆఫ్రికాలో కందులను దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించడం లేదు. నాఫెడ్ వద్ద నిల్వలు తగ్గిపోతున్నా కేంద్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించలేకపోతోంది. వివిధ రాష్ట్రాల్లో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు గణనీయంగా తగ్గించారు. ధరల పెరగుదల విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పరిమితికి మించి సరకు నిల్వ చేసిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ మేరకు గెజిట్ జారీచేసింది. ప్రస్తుతం దేశీయ ఉత్పత్తి తగ్గడంతో ధర రూ.200 వరకు పెరగవచ్చునని వ్యాపార వర్గాలు తెలిపాయి.ఈనేపథ్యంలో రేషన్ ద్వారా అయినా కందిపప్పు సరఫరా చేయకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.

ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో శనివారం అత్యుత్తమ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి నేతృత్వంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు 204 మందికి ఐదు వేల రూపాయలు విలువ చేసే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు టిడిపి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అందులో భాగంగానే కేన్సర్ ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి డి.దాసు, జె.మరియదాసు, కె.బాపిరెడ్డి, డి.రామారావు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు సిహెచ్.సుబ్బారావు, ఒ.రాము, జి.వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావ ర్యాలీ

ప్రజాశక్తి-తాడేపల్లి

నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా తాడేపల్లిలో టిఎన్‌టియుసి కార్మికులు శనివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కెటివి ప్రసాద్, కె.మోహన్, కొట్టె శ్రీను, టి.శ్రీనివాస్, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వద్ద కార్మికుల నిరసన శనివారం 18వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు ఎస్‌ఎం భాష మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను పరిష్కరించేందుకు యాజమాన్యం దిగిరావాలని అన్నారు. కార్మికుల డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసనలు ఆగవని, కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. అవసరమైతే సమ్మెలోకి కూడా దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కంపెనీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి , పోరాట కమిటీ నాయకులు మీరా సాహెబ్, వి స్వామి, షేక్ సలీం, బి ఉమామహేశ్వరరావు, కే భూపతిరావు, ఈ అబ్దుల్లా ,ఆర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ గేటు ముందు నిరసన తెలుపుతున్న కార్మికులు.

బిసిలకు రక్షణ కల్పించండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకాశం జిల్లా నూతలపాడు మండలం గురువారెడ్డి పాలెం గ్రామంలో రజకులసులైన వెంకట్ నారాయణ పై అగ్రవర్ణాలకు చెందిన కోటిరెడ్డి రామలింగారెడ్డి దాడి చేశారని రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు శనివారం ఆరోపించారు. రామలింగారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని గొడ్డలితో రామలింగారెడ్డి రజకులపై దాడి చేయటాన్ని ఖండించారు. అలాగే విజయవాడలో పద్మశాలీలపై దాడి చేసి బట్టలు విప్పదీసి దాడి చేసిన దుర్మార్గులైన అవినాష్ గుప్తాను వాడు అనుచరుడైన కఠినంగా శిక్షించాలని జూపూడి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

ఎస్సై భార్య ఆత్మహత్య

ప్రజాశక్తి-పిడుగురాళ్ల/ రాజుపాలెం

కుటుంబ కలహాల నేపథ్యంలో ఎస్సై భార్య ఆత్మహత్య చేసు కున్న సంఘటన రాజుపాలెం మండలంలో శనివారం చోటు చేసు కుంది. సేకరించిన వివరాలు ప్రకారం.. రాజుపాలెం ఎస్సై గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న నారాయణ ఆయన భార్య లక్ష్మీ గీత (29) కు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. ఏం జరిగిందో తెలియదు గానీ మధ్యాహ్నం సమయంలో రాజుపాలెం పోలీస్ క్వార్టర్స్ లో లక్ష్మీ గీత ఇంట్లోని ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిందని ఘటన విషయం తెలుసుకున్న ఎస్సై, చుట్టుప్రక్కల వ్యక్తులు హుటాహుటిన పిడుగురాళ్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్య శాలకు తరలించారు. వైద్యశాలకు వచ్చే సమయానికి ఆమె మృతి చెందిందని వైద్యులు తెలియజేశారు. జరిగిన ఘటనపై ప్రస్తుతం ఎలాంటి కేసు నమోదు కాలేదని మతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్య శాలకు తరలించనున్నారు.

పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు, వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ

గంజాయి విక్రేతలు అరెస్ట్

1.5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు ఇరువురు గంజాయి విక్రేతలను పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ బి.జనార్ధరనావు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో సిఐ కె.చంద్రశేఖర్ సారధ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ముందస్తు సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు ముత్తింశెట్టివారిపాలెం వంతెన వద్ద నిఘా పెట్టారు. అక్కడే ఉన్న కబేళా వద్దకు గంజాయి విక్రయించేందుకు వచ్చిన పట్టణ చినరావూరుకు చెందిన శెట్టి సందీప్ చంద్రరాజ్ అలియాస్ బాబులు, రామలింగేశ్వరపేటకు చెందిన నుసుము గోపికృష్ణ అలియాస్ గోపిలను అదుపులోకి తీసుకున్నారు. మద్యవర్తుల సమక్షంలో వారి నుంచి రూ.75వేల విలువ కలిగిన కేజిన్నర గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. సమావేశంలో సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐ ఉమా మహేశ్వరరావు, ఏఎస్ఐ కె.రత్నరాజు, హెడ్ కానిస్టేబుల్ కె.వెంకటేష్, కానిస్టేబుల్స్ కె.బాబు రావు, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అదుపు తప్పిన కారు బోల్తా

ప్రజాశక్తి-నకరికల్లు

టైరు పగలడంతో కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం అద్దంకి మండలం అలవా లపాడు గ్రామానికి చెందిన పల్లెల శ్రీనివాసరెడ్డి కుటుంబంతో హైదరాబాద్ వెళుతుండగా నకరికల్లు లోని పెట్రోల్ బంకు వద్ద టైరు పగిలి డివైడర్ ని ఢీ కొట్టి బోల్తా పడింది. కారులోని ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై సురేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని రోడ్డుపై బోల్తా పడిన కారును క్రేన్ సహాయంతో పక్కకు తీయించి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

రోడ్డు ప్రమాదాలు.. యువకుడు మృతి.. నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణ పరిధిలోని తెనాలి ఫ్లైఓవర్ బైపాస్ రోడ్ లో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన షేక్ రెహాన్ మహమ్మద్ (19) స్పోర్ట్స్ బైక్ పై గుంటూరు వైపు నుండి విజయవాడ వెళుతున్నాడు. తెనాలి ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానే లారీని ఓవర్టేక్ చేయబోయి లారీని ఢీ కొట్టాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మహేంద్ర సందర్శించారు.

మంగళగిరిలోని తెనాలి ఫ్లైఓవర్ బైపాస్ రోడ్ లో ..

కారు ప్రమాదం

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని శివాపురం గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన కారు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వినుకొండ నుండి త్రిపు రాంతకం వైపు వెళుతుండగా శివపురం వద్ద డ్రైవర్ నిద్ర మత్తులో వంతెన డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్. చిన్న వెంకటరెడ్డి, వెంకటరమణ, సుబ్బులు, డ్రైవర్ పి.నారాయణలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 ద్వారా వినుకొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గేదె మృతి

వినుకొండ మండలంలోని చీకటిగల పాలెం గ్రామ సమీపం భ్రమరా టౌన్‌షిప్ వద్ద కర్నూలు గుం టూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పాడి గేదె మృతి చెందింది. నూజండ్ల మండలం టి అన్న వరం గ్రామానికి చెందిన కొమ్మ గాలయ్య కు చెందిన గేద గత రెండు రోజుల క్రితం మేతకు వెళ్లి కని పించకపోవడంతో గాలించగా జాతీయ రహదారిపై మృతి చెంది కనపడిందని గుర్తు తెలియని వాహనం గేదెను ఢీ కొట్టినట్లు బాధితుడు గాలయ్య తెలిపారు.

సజీవ దహనం కేసును ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : గత నెల 28వ తేదీన పిడుగురాళ్ల మండలం గుత్తికొండ లో దళిత యువకుడు దార్ల సాంబ శివరావు సజీవ దహనం కేసులో నింతుడనే పట్టుకున్నట్లు గురజాల డిఎస్పి పల్లపురాజు తెలియజేశారు. శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తికొండ గ్రామానికి చెందిన యూసఫ్ అనే యువకుడు తన అన్నను మతుడు దార్ల సాంబశివరావు చేతబడి చేసి చంపాడని అనుమానంతో 28వ తేదీ సాయం త్రం నాలుగు గంటల సమయంలో మృతుడికి బాగా మద్యం తాపించి స్పహలో లేని సమయంలో అతనిపై పెట్రో ల్ పోసి నిప్పంటించి హత్య చేశాడని తెలిపారు. మృతుడు సాంబశివరావు యూసఫ్ అన్న రఫీకి గతంలో గ్రామంలోని ఓ స్త్రీ విషయంలో ఇద్దరి మధ్య వివాదం జరిగిందని, ఈ క్రమంలోనే సాంబశివరావు తన అన్నకు చేతబడి చేసి హత్య చేశాడని భావించిన యూసఫ్ ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు చెప్పారు. సాంబశివరావును హత్య చేస్తానని యూసఫ్ పలు మార్లు తన స్నేహి తులతో గతంలో చెప్పాడని అన్నారు.

1.25 కిలోల గంజాయి స్వాధీనం- నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గంజాయి కలిగి ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి 1250 గ్రాములు గంజాయి, 1500 రూపా యల నగదు, 4 ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లను పట్టాభిపురం పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి ఉమామహేశ్వరరెడ్డి కథనం ప్రకారం గుంటూరు శివారు సాయినగర్ వద్ద పేరేచర్లకు చెందిన తంగస్వామి పెరియస్వామి, గుంటూరుకు చెందిన నడ్డి దుర్గ యశ్వంత్, షేక్ ఈసూబ్, పొన్నేకంటి మహిమ కుమార్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు. పెరియస్వామి పేరేచర్లలో దుకాణం నడుపుతున్నాడు. ఏలూరుకు చెందిన కుందూరుపద్మ, గాలంకి కోటేశ్వరమ్మ ఇద్దరు మహిళల నుంచి కొనుగోలు చేసిన 1250 గ్రాముల గంజాయిని గుంటూరుకు చెందిన యశ్వంత్, ఈసూబ్, మహిమ కుమార్‌కు విక్ర యిస్తుండగా పట్టుకున్నట్టు డిఎస్పి ఉమామహేశ్వరెడ్డి తెలిపారు. సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ హనుమంతరావు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్, యూసఫ్‌గూడా, రామాంతపూర్, హనుమాన్ గుడివద్ద, డోర్ నెం.8-3-228/996 కు చెందిన వల్లభనేని సుధాకర్ భార్య శివలక్ష్మి గారికి చెందిన పల్నాడు జిల్లా, వినుకొండ పట్టణంలోని వినుకొండ డి.నెం.268,269/1 లోని డోర్ నెం.23-1060 గల ఇంటికి సంభంధించి డాక్యుమెంట్ నెం.8861/2008 ఒరిజినల్ డాక్యుమెంట్స్ వినుకొండ బస్టాండ్ దగ్గరలో జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా తేది 02-07-2023 న పోయినవి. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన ఎడల తెలియజేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును. **సెల్:8106760799**

దస్తావేజులు పోయినవి

జొన్నలగడ్డ సాయి గణేష్, తండ్రి రామలింగశాస్త్రి. నేను మా తాతగారు జొన్నలగడ్డ దక్షిణామూర్తి మరియు బొద్దులూరి సుబ్బయ్య గార్లకు సంబంధించిన దస్తావేజులను తీసుకొని గోరంట్లకు నా యొక్క నిత్య పూజా కార్యక్రమాలకై వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో చిల్లీస్ రెస్టారెంట్ వద్ద నా బండికి ఉన్నటువంటి దస్తావేజులతో కూడిన సంచిని పోగొట్టుకున్నాను. కావున ఎవరికైనా దొరికిన ఎడల మాకు అప్పగించవలసినదిగా కోరుచున్నాను.

దస్తావేజుల యొక్క వివరాలు.

1)ద.నెం.230/1954

2)ద.నెం.37/1968

3)ద.నెం.1085/1968

డేట్ ఆఫ్ మిస్సింగ్

28-06-2023

ఇట్లు

జె.సాయి గణేష్,

తండ్రి రామలింగ శాస్త్రి.

సెల్.నెం:7981658929

పాస్ పోర్ట్ పోయినవి

పల్నాడు జిల్లా, క్రోసూరు మండలం, క్రోసూరు గ్రామపంచాయతీ శివారు ఎర్రబాలెం గ్రామానికి చెందిన కొజ్జా రామాంజనేయులు గారి కుమారుడు కొజ్జా రామ్ కిరణ్ కి చెందిన పాస్ పోర్ట్ పోయినది. విజయవాడ రీజినల్ పాస్పోర్ట్ కార్యాలయం జారీ చేసిన **P7889893** నెంబర్ గల పాస్పోర్ట్ పోయినది. 06-07-2023 తేదీన సత్తెనపల్లి నుండి ఎర్రబాలెం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలో పారుపల్లి అడ్డరోడ్డు వద్ద పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు. స్వయంగా తెచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు,

కొజ్జా రామ్ కిరణ్,

తండ్రి రామాంజనేయులు,

ఎర్రబాలెం గ్రామం, క్రోసూరు మండలం,

పల్నాడు జిల్లా, పిన్ కోడ్-522410

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఎస్.ఓ.పి 4/23

శిఖాకొల్లి శివ భావన ..... పిటిషినర్

ఎదిరి

మేనేజర్ ఆంధ్రబ్యాంక్ వినుకొండ (ప్రస్తుతం యునియన్ బ్యాంక్ వినుకొండ) ...రెస్పాండెంట్

జనరల్ నోటీస్

నా క్లైయింట్ తండ్రి అయిన శిఖాకొల్లి వేణుకుమార్ అలియాస్ వేణుగుప్త వినుకొండ ఆంధ్రాబ్యాంకు నందు 170 గ్రాముల బంగారం తాకట్టు పెట్టి లోను తీసుకొని ఉన్నాడు. సదరు వేణుగుప్త ది: 25-02-2023 న చనిపోయినాడు. సదరు వేణుగుప్త తీసుకున్న బంగారం లోను రద్దు అయినది. దరిమిలా నా క్లైయింట్ అయిన శిఖాకొల్లి భావన తన తండ్రి మరణానంతరం తన తండ్రి తాకట్టు పెట్టిన బంగారంను విడిపించి తనకు ఇవ్వమని ఇందలి రెస్పాండెంట్‌ను కోరగా సదరు బ్యాంకు అధికారులు వారసత్వపు ధ్రువీకరణ పత్రం కోర్టు ద్వారా తీసుకు రావలసినదిగా కోరగా నా క్లైయింట్ అయిన శిఖాకొల్లి శివ భావన తన తండ్రికి వారసురాలిగా కోరుతూ నరసరావుపేట సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఎస్.ఓ.పి 4/23 దాఖలు చేసి ఉన్నారు. కావున ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల ది : 27-07-2023 న ఉదయం 10.30ని॥లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని న్యాయవాది ద్వారా కాని హజరై మీకు గల అభ్యంతరములు తెలియజేయవలసినదిగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 27-07-2023

ఇట్లు

ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి

పిటిషినర్ తరపు న్యాయవాది

నరసరావుపేట, పల్నాడు జిల్లా

సెల్ నెం. 9573423304

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చిలకలూరిపేట,
ఓ.యస్.నెం.93/2022 అండ్ ఐ.ఏ.264/2022

బిట్వీన్:

కొండెబోయిన ఆంజనేయులు ...వాది

వర్సెస్

టు

శ్రీమతి ఆవుల హనీష తండ్రి లేటు వెంకట సత్యనారాయణ బాబు, డోర్ నెం.2-266, 2వ అంతస్థు, జె.చిననాయక్ గారి ఇల్లు, రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ప్రక్కబజారు, చిలకలూరిపేట పట్టణము, పల్నాడు జిల్లా. **...2వ ప్రతివాది**

పైన తెలిపిన కేసును వాది మీ తండ్రి గారు వ్రాసిన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తము వారి మరణానంతరం, వారి వారసులుగా మీపైన కోర్టులో దావా దాఖలుచేసి, దావాతో పాటు సదరు ఆస్థులు జప్తుచేయవలసినదిగా ఐ.ఏ.264/2022రును కూడా దాఖలు చేసియున్నారు. సదరు దావా, ఐ.ఏ.లలో మీకు ఎన్ని పర్యాయములు సమన్లు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకునియుండలేదు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా సమన్లు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.27-07-2023కు వాయిదా వేసివున్నారు. కనుక పైన తెలిపిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టునందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు కేసు మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

చిలకలూరిపేట

తేది:07-07-2023

ఇట్లు

నక్కా రమేష్ బాబు, శ్రీమతి కోటేశ్వరమ్మ,

న్యాయవాదులు,

చిలకలూరిపేట

సెల్ నెం.9848850512, 9441276128

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE,TENALI
O.S.No.345/2022

Between:

Bank of India, Nazarpet Branch, Tenali

Rep.by its Senior Branch Manager

...Petitioner/Plaintiff

And

Battu Siva Kumar, S/o. Venkata Subbaiah, aged about 32 years, Occ:Goldsmith, D.No.19-5-11/3, Muttemsettipalem, Tenali

...Respondent/Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం.345/2022 మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.20-07-2023న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.20-07-2023న ఉదయం గం.10-30 నిమిషములకు మీకు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి తీర్మానిచంబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది:20-07-2023

తెనాలి,

తేది:07-07-2023

గొరికపూడి బాబూరావు,

వాది తరుపున న్యాయవాది, తెనాలి.

సెల్ నెం.94407 40044.

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, NARASARAOPET.
IP.NO:- 20/2022

Between:-

చిలమకూరి వెంకట్రావు ...పిటిషనర్

V/S

సోము నాగేశ్వరరావు మరియు 21 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్.

R5) ఊదగిరి రాజా (Age 45) S/o సూర్యనారాయణ మూర్తి R/o D. No 11-15-18, పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర, మసీదు ప్రక్కన, రామిరెడ్డిపేట, నరసరావుపేట పట్టణం, మండలం, పల్నాడు జిల్లా.

R9) గొడవర్తి అరుణ (Age 36) W/o మల్లికార్జునరావు ఫైనాన్స్ వ్యాపారం, R/o డ్రీమ్ హోమ్ అపార్ట్మెంట్స్, ప్లాట్ నెం. 306, సాయిబాబా గుడి ప్రక్కన, సాయి నగర్, నరసరావుపేట పట్టణం, మండలం, పల్నాడు జిల్లా.

R13) కలగాని సాంబశివరావు (Age 48) S/o వెంకటేశ్వరరావు, బెల్లం దుకాణం, R/o House No 170, వీధి నెం. 600, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం పక్కన మల్లమ్మ సెంటర్, నరసరావుపేట పట్టణం, మండలం, పల్నాడు జిల్లా.

సదరు పై నెం. ఐపి దావాలో పిటిషనర్ తనను ఇన్సాల్వెన్సీగా డిక్లిర్ చేయమని కోరుతూ దాఖలు చేయగా సదరు పిటిషన్‌లో R5, R9, R13 లకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది. 20-07-2023 కి వాయిదా వేసి ఉన్నారు.కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 గం.ని లకు మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా. ది. 20-07-2023.

ఇట్లు.

శ్రీరామినేని ప్రసాద్,

పిటిషనర్ తరపు న్యాయవాది, 60 అడుగుల రోడ్డు,

ప్రకాష్ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

Cell.No:- 8341303388, 8106760799.

వరికపూడిశెల సాధన సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వినుకొండ

వరికపూడిశెల సాధన కోసం ఈ నెల 12వ తేదీన బొల్లాపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. హనుమంత్‌రెడ్డి కోరారు. దీనిలో భాగంగా శనివారం ఆటో ద్వారా ప్రచారం నిర్వహించారు. బొల్లాపల్లి మండలంలోని రెడ్డిపాలెం, మేళ్ల వాగు, జయంతి రామాపురం, లాలిపురం, బి.ఎల్ కాలనీ, రాజా నాయక్ తండ, చక్రాయపాలెం , హనుమాపురం,అయ్యన్నపాలెం, దోమలగుండం, గండి గనుమల, రావులాపురం, సోలాయపాలెం, చెంచుకుంట తండా, లింగం కుంట తండా, గరికపాడు, పమిడిపాడు తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ వరికపూడిశెల నిర్మాణం ద్వారా బొల్లాపల్లి మండలం సాగు,తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు వరికపూడిశెల సాధన కోసం పోరాటం చేస్తూనే ఉన్నారని పాలకులు మాత్రం ప్రాజెక్ట్ అంశాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకొని ప్రజలను ఎప్పటికప్పుడు మోసం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. నాడు చంద్రబాబునాయుడు, వైయస్ రాజశేఖర్‌రెడ్డిలు ముఖ్యమంత్రి హోదాలో శిలాఫలకాలు వేశారు తప్ప ప్రాజెక్టు నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు వేయించిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు పార్టీ అధికారంలోకి వస్తే వరికపూడిసెల ప్రాజెక్టును తీసుకొస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. నాలుగేళ్లు గడుస్తున్న ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి నోచుకోలేదని గత పాలకులు మాదిరే నేటి పాలకులు కూడా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత ఏడాది నుండి దుర్గి,గొల్లపల్లి,మాచర్ల మండలాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారని, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం.బక్కిరెడ్డి,ఎం.చిన్న వెంకయ్య పాల్గొన్నారు.

బొల్లాపల్లి మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. హనుమంత్‌రెడ్డి

36 గంటల రిలే దీక్షలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఈ నెల 10, 11 తేదీల్లో జరిగే అంగన్వాడి వర్కర్స్ యూనియన్ 36 గంటల రిలే దీక్షలు జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలోనే ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ అన్నపూర్ణకు అనుమతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారానికి రాకముందు వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే మెరుగైన వేతనాలు పెంచుతానని చెప్పి హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ చిల్లిగా పెంచలేదని ఆయన యదేవ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, వేతనాలు వెంటనే పెంచాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ బిల్లులు వెంటనే పెంచాలని అర్హులైన అంగన్వాడి వర్కర్లకు,ఆయాలకు ప్రమోషన్ ఇవ్వాలని , పెండింగ్ లో ఉన్న 2018 నుంచి రావాల్సిన డి ఏ వెంటనే ఇవ్వాలని మొదలైన డిమాండ్లు చేశారు. నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద జరిగే దీక్షలో అంగన్వాడి వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్నువిడుదల చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ కుద జోష్ని, మస్తానమ్మ, జయ శ్రీ, పద్మ, మల్లేశ్వరి, గడ్డం భారతి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వండి

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం అంగన్వాడీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మల్లేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని కోరారు. ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. వేతనములో సగం పెన్షన్ ఇవ్వాలని అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని,హెల్పర్ల కు పెన్షనర్ల వయో పరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని కోరారు. 10,11 తేదీలలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో మండల పరిధిలోని అంగన్వాడి వర్కర్స్ ఆయాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంజిమాల. రవిబాబు, రఘుబాబు, 75 తాళ్లూరు ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షులు శివపార్వతి బి .విజయమ్మ అమరావతి మండల సిఐటియు కార్యదర్శి బి.సూరి బాబు వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు

చిన్నారులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

హెచ్.ఐ.వి/ఎయిడ్స్ బారినపడ్డ చిన్నారులకు స్థానిక గుండయ్య తోటలోని రోష్ని సర్వింగ్ సొసైటీలో ఆర్థిక సహకారంతో పాటు పౌష్టికాహారాన్ని శనివారం అందజేసినట్లు హెచ్.ఐ.వి కౌన్సిల ర్ ఎ.వెంకట రమణ తెలిపారు. ముఖ్య అతిథిగా మనోజ్ఞా ఎక్స్‌పోర్ట్ అధినేత లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ మానసిక ధైర్యం కలిగి వుండాలని అన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ పాలన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

భారతదేశ లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ విమర్శించారు. మండలంలోని ఫణిదంలో రావూరి సీతారామయ్య 11వ వర్ధంతి సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. గ్రామంలో పార్టీ జెండాను గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కొర్లకుంట వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు గ్రామ ప్రజలు ర్యాలీగా రావూరి సీతారామయ్య స్థూపం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రావూరి సీతారామయ్య, ఓరుగంటి పాములయ్య, గన్నవరపు చెల్లయ్య వంటి అమరవీరులను గుర్తుచేసుకుంటూ ఈ సంస్మరణ సభ నిర్వహించడం ద్వారా వారి ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. బిజెపి గత తొమ్మిదేళ్లుగా దేశ ప్రజలను ఏ విధంగా పీల్చుకుని పిప్పి చేస్తుందో, ప్రజల సంపదను పెద్దలకు ఏ విధంగా దోచిపెడుతుందో చూసున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలు బిజెపికి వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. ఈ ర్యాలీలో రెంట పాళ్ల మహిళా డప్పుల బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. సభా కార్యక్రమానికి పార్టీ మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి వి. తులసీరామ్, మండల నాయకులు ఆర్.పూర్ణచంద్రరావు, ఎం.నరసింహారావు, బి.రామారావు, సిహెచ్ లక్ష్మీనారాయణ, షేక్ హుస్సేన్ సా, అనూష, సుజాత, అమూల్య, వెంకటేశ్వర్లు, తాతారావు తదితరులు పాల్గొన్నారు

రావూరి సీతారామయ్య వర్ధంతి సభ లో మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్

పాతూరి కోటేశ్వరరావును సత్కరిస్తున్న కళాశాల చైర్మన్ రామ శేషగిరిరావు, అధ్యాపకులు

కాసరనేని శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతు కుటుంబంలో జన్మించి క్రమశిక్షణగా ఉంటూ డాక్టర్‌గా, రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా ఎదిగిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కాసరనేని సదాశివరావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని జెకెసి కళాశాల మాజీ అధ్యాపకులు పాతూరి కోటేశ్వరరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని కేసనపల్లి గ్రామ పరిధిలోని ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో కళాశాల చైర్మన్ కరస్పాండెంట్ ఎం.రామశేషగిరిరావు ఆధ్వర్యంలో శనివారం కాసరనేని శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాతూరి కోటేశ్వరావు మాట్లాడుతూ డాక్టర్ సదాశివరావు మంచి సర్జన్ గా క్రమశిక్షణ, విలువలు కలిగిన రాజాకీయ నాయకుడని కొనియాడారు. ఎంఎఎం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ నేటి యువత డాక్టర్ కాసరనేని వంటి వ్యక్తుల జీవిత విశేషాలను తెలుసుకొని క్రమశిక్షణ కలిగిన జీవితానికి బాటలు వేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కాసరనేని సదాశివరావు శత జయంతి కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.సుధాకర్, ఆర్.వెంకట్రావు, ఎం. అంకమ్మరావు, ఎన్.కాళిదాసు, ఎ.సుబ్బారావు, రామకృష్ణ ప్రసాద్, రాజశేఖర్, పాల్గొన్నారు.

ఎన్ఎస్పి కార్యాలయ ఆవరణలో చెట్ల నరికివేత

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సోసైటీ గూడెం నిర్మాణం కోసం మండల కేంద్రం లోని స్తానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎన్ఎస్పి కార్యాలయ ఆవరణలో గల భారీ చెట్లను కొందరు వ్యక్తులు శనివారం నరికివేశారు.మండల కార్యాలయాలకు పనుల మీద వచ్చిన వారికి ఎన్ఎస్పి ఆవరణలోని భారీ చెట్లు చల్లని నీడ నివ్వడంతో అక్కడే చెట్ల కింద కాసేపు సేద తీరేవారు. ఎన్ఎస్పి కార్యాలయ ఆవరణలో ఉన్న భారీ వృక్షాలను సొసైటీ గూడెం నిర్మించాలనీ నరికివేస్తున్నారు .రైతులు పంట పొలాలలో ఎన్ఎస్పి పంట కాలువలు వెంట పంటలకు ఇబ్బందులు లేకుండా చిన్న చిన్న చెట్లను తొలగించిన కేసులు నమోదు చేస్తామనీ చెప్పే ఎన్ఎస్పి అధికారులు తమ కార్యాలయ ఆవరణలో నీడనిచ్చే ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న భారీ చెట్లను తొలగిస్తుంటే చోద్యం చూస్తున్నారనీ మండల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. తక్షణమే అక్కడ సోసైటీ గూడెం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలనీ గూడెం ను మరేకడైనా పెట్టుకోవాలని చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ఎన్ఎస్పి ఏఈ చిన్న రాణిని వివరణ కోరగా సోసైటీ గూడెం నిర్మాణానికి సం బంధించి ఎలాంటి ఉత్తర్వులు తమకు అందలేదని చెట్లు నరికిన విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకు వెళ్ళామనీ వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి

ప్రజాశక్తి- విజయపురిసౌత్

విద్యార్థులు న్యాయ వ్యవస్థలోని చట్టాలపై అవగాహనను పెంపొందించుకోవాలని మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.శారద అన్నారు. శనివారం విజయపురిసౌత్ లోని సోషల్ వెల్ఫేర్ పాటశాలలో విద్యార్థినిలకు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కులను, న్యాయ వ్యవస్థలోని చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహనను కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినిలు ఫోక్సో, నిర్భయ చట్టాలపై తప్పనిసరిగా అవగాహనను కలిగి ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో డైనింగ్ హాల్‌ను సందర్శించి,భోజనాన్ని పరి శీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జడ్జి ఆదేశించారు.

మాట్లాడుతున్న మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.శారద

గుండె గుభిల్లు

రెండు ఫ్యాన్లు.... రెండు లైట్లు.. బిల్లు రూ. 1029

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన కరెంటు చార్జీలు పేదలను కూడా వదలడం లేదు. గత మూడు సంవత్సరాల నుండి ఎస్సీ కేటగిరీలో ఉచితంగా కరెంట్ ఇచ్చారు. ఈ నెలలో 200 యూనిట్లు పైన అదనంగా కాల్చారంటూ ఉచిత యూనిట్లకు కలిపి బిల్లు చేతిలో పెట్టడంతో కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు.

పట్నంలోని పావురాలు కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సింహాద్రి మరియమ్మ ఇంటికి ఈ నెల కరెంట్ బిల్లు రూ. 1029 వచ్చింది. చిన్న ఇంట్లో ఉంది కూడా రెండు ఫ్యాన్లు.. రెండు లైట్లు మాత్రం ఉన్నాయని వృద్ధ దంపతులు వాపోయారు. ఎస్సీలకు 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు లేదని చెప్పి, గత మూడు సంవత్సరాలుగా బిల్లు ఇవ్వలేదు. ఈనెల మాత్రం 211 యూనిట్లు కరెంట్ కాల్చారని బిల్లు చేతిలో పెట్టారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 60 సంవత్సరాలు పైబడిన ఈ దంపతులిద్దరూ కరెంట్ బిల్లు చూసి వాపోతున్నారు. పక్కనే ఉన్న కరెంటు ఆఫీస్‌లో కలిసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని తెలిపారు. ఈ బిల్లు ఎలా చెల్లించాలి తమకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ ఒడి, చేయూత పథకాల ద్వారా పేదలకు డబ్బులు ఇచ్చి ఈ రూపంలో చార్జీలు పెంచి వసూలు చేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు.

మంగళగిరి మెయిన్ బజార్లో రూ.2000 ప్రతినెలా కరెంటు బిల్లు వస్తుందని జూన్ నెలలో మాత్రం రూ. 5800 బిల్లు వచ్చిందని ఒక వ్యక్తి తెలిపారు. ఏసీ, వాషింగ్ మిషను ఇంకా అనేక విద్యుత్ ఉపకరణాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు రూ.2000 బిల్లు మించి రాలేదని తెలిపారు. జులై నెలలో ఒకసారి గా రూ.3800 బిల్లు చూడగానే గుండె ఆగినంత పని అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే దాడి చేసే విధంగా ప్రభుత్వం తీరు ఉందని, పేరు కూడా చెప్పలేనని ఆ వ్యక్తి తెలిపారు.

నేడు మందడంలో 'నాలుగేళ్ల నరకంలో నవ నగరం' కార్యక్రమం

ఆలయాలు సందర్శించిన రాజధాని రైతులు

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా రాజధాని రైతులు, మహిళలు శనివారం ఆలయాలను సందర్శించారు. రాజధాని ప్రాంతం వెంకటపాలెం లోని వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించిన అనంతరం విజయవాడలోని కనక దుర్గమ్మ దేవ స్థానంకు చేరుకున్నారు. ప్రభుత్వం అమరావతి రాజధానిపై ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలని ఆకాంక్షిస్తూ అమ్మ వారికి సారె సమర్పించామని మహిళా రైతులు చెప్పారు.

అమరావతి మహోద్యమం ఆదివారం నాటికి 1300 రోజులకు చేరుకోనున్న నేపథ్యంలో రాజధానిలోని మందడంలో 'నాలుగేళ్ల నరకంలో నవ నగరం' పేరుతో రైతులు కార్యక్రమం నిర్వహించనున్నారు. రైతు దీక్షా శిబిరంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభ మవుతుందని, వివిధ రాజకీయ పార్టీలు, దళిత, ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని అమరావతి రైతు ఐక్య కార్యాచరణ సమితి, రైతు పరి రక్షణ సమితి నాయకులు కోరారు.

వెంకటపాలెం లోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద రాజధాని మహిళా రైతులు

రాజధానిని అడ్డుకున్న ఘనత ఎమ్మెల్యేదే

ప్రజాశక్తి-మంగళగిరి

పట్నంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని శనివారం రాజధాని మహిళ రైతులు మొక్కు తీర్చుకున్నారు. అమరావతి నుంచి దుర్గ గుడికి పాదయాత్రగా బయలుదేరిన మహిళ రైతులు మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకోని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం ఇదే రాజధానిగా ఉంటుందని మాట ఇచ్చి మడమ తిప్పారని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని విమర్శించారు. రాజధానిని స్మశానమని, ఎడారి అని పలువురు పలు రకాలుగా అవహేళన చేశారని వారు ఆవేదనగా వెళ్ళబుచ్చారు. స్థానిక మంగళగిరి ఎమ్మెల్యే పై ఘాటైన విమర్శలు చేసిన రాజధాని రైతులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి రాజధానినీ ముందుకు వెళ్లకుండా అడ్డుకున్న ఘనత ఆళ్ల రామకృష్ణారెడ్డికి దక్కుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా అమరావతిని పక్కన పెట్టారని, గుంటూరు జిల్లాలోనే మంగళగిరి ఎమ్మెల్యే చరిత్రలో మిగిలిపోతారని వారు దుయ్యబట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలని వైసిపి ప్రభుత్వం విముక్తి నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని స్వామివారిని కోరినట్లు రాజధాని రైతులు తెలిపారు.

రైతుల కోసం రాజధానిలో శ్రావణ్ కుమార్ పాదయాత్ర

ప్రజాశక్తి - తుళ్లూరు

జై భీమ్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ రాజధాని ప్రాంతంలో శనివారం పాదయాత్ర జరిపారు. ముందుగా తుళ్లూరులో లూథరన్ చర్చి ఎదురుగా ఉన్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడనుంచి శాఖమూరు వద్ద ఉన్న బి ఆర్ అంబేద్కర్ స్మృతి వనం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజధాని రైతులకు భరోసా కల్పించాలని చెత్త చెదారం, పిచ్చిచెట్ల మధ్య స్మృతి వనంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ప్రపంచానికి చూపాలని పాదయాత్ర జరిపామన్నారు. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలను రాజధాని నిర్మాణానికి ఇస్తే వారి పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సబబు కాదన్నారు .రైతులను ఇబ్బంది పెడితే మరెక్కడా ఏ ఒక్క రైతు కూడా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. ఉన్న కొద్ది పాటి భూములను ఇచ్చిన అసైన్డ్ రైతుల సంగతి ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది మంత్రులు రాజధానిని స్మ శానం అన్నారని, మరి స్మశానంలో ఇళ్లు ఎలా కడతారని ప్రశ్నించారు. ఆర్ – 5 జోన్‌లో గృహ నిర్మాణం అంశంపై కోర్టు తీర్పు వచ్చేవరకు ప్రభుత్వం వేచి ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి తాము వ్యతిరేకం కాదని, ఏది చేసినా చట్టబద్దంగా చేయాలన్నారు. 11వ తేదీన సుప్రీం కోర్టు ఆర్– 5 జోన్ లో ఇళ్లు నిర్మించవచ్చని తీర్పు ఇస్తే ప్రభుత్వం ముందుకు వెళ్ళవచ్చన్నారు. స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహం నిర్మించడం పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. అమరావతి రాజధాని ఎస్సీ నియోజక వర్గంలో ఉందని, ఇక్కడ కూడా స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణం జరగాలన్నారు .ఇందుకోసం సోమ, మంగళవారంలో అత్యున్నత న్యాయస్థానంను ఆశ్రయిస్తామని చెప్పారు.

బిఆర్ అంబేద్కర్ స్మృతి వనం దగ్గర శ్రావణ్ కుమార్ తదితరులు

'మానవుడే మహనీయుడు' ప్రచారం

ప్రజాశక్తి-పెదనందిపాడు

నేటి సమాజంలో విద్యార్థులు, యువత శాస్త్రీయ అభ్యుదయ భావాల చైతన్యం పెంపొందించుటకు వివిధ కేంద్రాల్లో 'మానవుడే మహనీయుడు' రాష్ట్ర ప్రచారోద్యమం నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మానవుడే మహనీయుడు బ్యానర్‌ను ప్రదర్శించారు. శనివారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ ఉపాధ్యాయులు గేరా మోహన్ అధ్యక్షతన అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పది మంచి అంశాలు, 10 అభ్యుదయ భావాల అంశాలతో 100 మంచి పాటలతో రూపొందించిన మానవుడే మహనీయుడు ప్రచారోద్యమం 10 ముఖ్యాంశాలు ఉన్నాయన్నారు. 1. మానవ సమాజ పరిణామ క్రమం – డార్విన్ జీవ పరిణామంతో కలిపి 2. నేటి ప్రపంచీకరణ శాస్త్ర సాంకేతిక పోస్టు మోడ్రన్ దశ విశ్లేషణ 3. 100 ఏళ్ల భారత స్వాతంత్రోద్యమం భిన్న ప్రవాహాలు,4. 75 ఏళ్ల భారత రాజ్యాంగ పాలన – భారత రాజ్యాంగ లక్ష్యాలు కాపాడుకోవాలి 5. ఆధునిక సాంస్కృతిక రంగం – సినిమా టీవీ మీడియా టెక్నాలజీ విద్యార్థుల యువత ప్రభావాలు 6. ఆధునిక ఆంధ్రుల చరిత్ర – ప్రజల్లోకి తెలుగు భాషోద్యమం 7.ప్రపంచానికి 10 అభ్యుదయ తాత్కాలిక బోధనలు బుద్ధిజం, మార్క్సిజం డార్వినిజం గాంధీజం అంబేద్కరిజం. 8. పర్యావరణ పరిరక్షణ – జన విజ్ఞాన వేదిక దృక్పథం 9. శాస్త్రీయ అభ్యుదయ భావజాల ప్రచారం 10. ఎన్నికల సంస్కరణలు, దామాషా ఎన్నిక విధానం అవశ్యకత అని తెలిపారు. కార్యక్రమంలో జూపూడి కోటేశ్వరరావు, భాష, బి చిన్నబాబు, పి రమేష్, ఏ కళ్యాణి, డి నిర్మలమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి,ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్ రెడ్డి

రైతుల ఆందోళనకు స్పందన

పంట కాల్వ పూడికతీత పనులు చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి-తెనాలి:

రైతుల ఆందోళనపై ఇరిగేషన్ అధికారులు స్పందించారు. కాలువలు పూడిక తీయని కారణంగా వర్షపు నీరు భారీగా పంటపొలాల్లో చేరి నష్టపోయామని రెండు రోజుల క్రితం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఇరిగేషన్ కార్య పాలక ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి వినతిపత్రం సమర్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించారు. ఐతానగర్ పంట కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. కాలువలో మేట వేసిన గుర్రపుడెక్క, తూటికాడ, కాలువ అంచున పెరిగిన చెట్లను జెసిబి సాయంతో తొలగించినట్లు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.మల్లిఖార్జున శనివారం తెలిపారు. కాలువలో వ్యర్థాలు తొలగించటంపై రైతులు కూడా హర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. పూడికతీతకు ముందు కాలువ పరిస్థితిని, పూడిక తీత అనంతరం కాలువ పరిస్థితిని ఆయన ఫోటోలతో సహా వివరించారు.

మాట్లాడుతున్న రాష్ట్ర నోడల్ ఆఫీసర్ రమేష్

డిజిటల్ విద్య పై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో విద్యలో జరుగుతున్న పెను మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యపై శనివారం విజ్ఞాన్ నిరులా, హిందూ ఇంజినీరింగ్ తదితర కాలేజిల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఐఎఫ్‌పి, స్మార్ట్ టీవీలలో ఎలా భోధించాలనే విషయంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ ఆఫీసర్ సి.హెచ్.వి.ఎస్.రమేష్‌కుమార్, జోన్ 3 ఇన్‌చార్జి కే.వెంకటరావు శిక్షణా కార్యక్రమాన్ని క్రమాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. కంటెంట్ ను కంటెంట్‌ను ఆండ్రాయిడ్ బాక్స్ ద్వారా టీవీకి అనుసంధానం చేయడం, దానిని విద్యార్థులకు ఎలా చూపించాలి అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన టాబ్స్‌ను సరిచేయటం, వాటిని సక్రమంగా వాడే విధంగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేసిన ఉపాధ్యాయులను సన్మానం చేయటం జరిగినది.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

బి.హెచ్.కాలేజిలో వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కాలేజిలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శనివారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్, వ్యక్తిత్వ వికాస నిపుణులు బి.నగేష్ మాట్లాడుతూ నేటి యువత ఎదుర్కొంటున్న సమస్యల గురించి అవగాహన కల్పించి, విద్యార్థినులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ బి.విజయ భాస్కర్, కార్యదర్శి చేగుశ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కౌసల్యాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాధామాధవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి.

భూ కబ్జాలపై విచారణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండలంలోని ములకలూరు గ్రామ సీతారామస్వామి దేవస్థానానికి చెందిన భూమిని చదును చేసి అక్రమంగా విక్రయించాలని చూసిన గుర్తు తెలియని వ్యక్తులను విచారణ జరిపి పట్టుకోవాలని దేవాలయ భూముల ఆక్రమణ విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. స్పందించిన రూరల్ సిఐ భక్త వత్సల రెడ్డి, ఎమ్మార్వో రమణ నాయక్ పరిశీలించి ప్రాంతములో పాతిన రాళ్లను తొలగించారు. స్థలాన్ని పరిశీలన చేసి దోషులు ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆలయ ధర్మకర్తలు మం డవ పూర్ణచంద్రరావు,ప్రతాప్,మధుసూధరవు,గుప్త పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పెరిగిన పెట్రోల్, డీజిల్,కూరగాయల ధరలు తగ్గించాలని పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం పెరగటం మోడీ చేతకానితనానికి నిదర్శన్నారు. ,ఒక పక్క పెరిగిన పెట్రోల్,డీజిల్ రేట్లతో సామాన్యుడు నిత్యం సతమౌతమవుతున్నాడు. కూరగాయలు నిత్యవసర వస్తువులు ధరలు కూడా విపరీతంగా పెరగటం ప్రభుత్వ వైఫల్యం అన్నారు. పెరిగిన ధరలను తగ్గించి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ నాయకులు,ముప్పేర ఉదయ శంకర్,అబ్దుల్ రహీం ,బొల్లారం సుభాని,అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు

80 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఎంప్లాయీస్ కాలనీలో ఉన్న భార్గవ సాయి రైస్ మిల్లు కు అక్రమంగా తరలిస్తుండగా విజిలెన్సు అధికారులు దాడి చేసి శనివారం 80 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. తిరుమలశెట్టి అనిల్ కుమార్ అతని సోదరుడు రామకష్ణ డీలర్ బాలకష్ణ కలిసి ఇల్లు అద్దెకు తీసుకుని అందులో చౌక ధరల దుకాణాల డీలర్స్ నుండి కొన్న బియ్యం నిలువచేసి, ఈ రైస్ మిల్లు కు తరలిస్తూ ఉంటారని చెప్పారు. అంతట భార్గవ సాయి రైస్ మిల్ తనిఖీ చేయగా వ్యత్యాసం ఉండటంతో కేసు నమోదు చేశారు. వివిధ దుకాణాలనుంచి రైస్‌మిల్లుకు బియ్యం తరలింపును గుర్తించారు. తనిఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఎ. శ్రీహరిరావు, తహసిల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, ఎస్.ఐ. శ్రీరామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేని దూళిపాళ్ల

పొన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కిలారి రోశయ్య చెప్పారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారంసాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పొన్నూరు భావన్నారాయణ స్వామి ఆలయ భూముల వ్యవహారంలో నరేంద్ర చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. పొన్నూరులో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆటోనగర్ నిర్మాణం కోసం ఆలయ భూములు 11ఏళ్ల లీజుకు ఎపిఐఐసికి దేవాదాయశాఖ ఇస్తుందన్నారు. రహదారి పక్కన విలువైన భూములు ఉన్నందువల్ల దుకాణాలు నిర్మిస్తే ఆలయానికి ఆదాయం వస్తుందన్న భావనతో ముందు వైపు వ్యాపారాలకు,వెనుక వైపు ఆటోనగర్‌కు ఇస్తున్నట్టు తెలిపారు. అంతేతప్పవీటిని కాజేసేందుకు తాను ప్లాన్ వేసినట్టునరేంద్ర చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యే గా పనిచేసిన పొన్నూరు నియోజకవర్గంలో ఏమాత్రం అభివద్ధి చేయలేదన్నారు. పాడి లేని రైతు కానీ వ్యక్తి రైతుల కోటా సంగం డెయిరీ చైర్మన్ అయ్యాడని ఎద్దేవా చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు క్రమశిక్షణ సమయస్ఫూర్తి అలవర్చుకొని కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి విద్యార్థి తోటి విద్యార్థులతో మర్యాద, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి అన్నారు.స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాల 10వ వార్షికోత్సవ వేడుకలు పట్టణంలోని జమీందారి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన పల్నాడు ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువు ఆట పాటలపై శ్రద్ధ వహించాలన్నారు. స్నేహ పూర్వక వాతావరణం నెలకొన్న కళాశాలలో ర్యాగింగ్ పెను భూతాన్ని తరిమికొట్టడం 100 శాతం సాధ్యమవుతుందన్నారు.కళాశాల డైరెక్టర్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యా బోధనలో అవలంభిస్తున్న విధానాలతో విజయవంతంగా 10వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. తమ కళాశాల విద్యార్థులు 90 శాతం పైగా బహుళజాతి కంపెనీలలో కొలువులు సాధించారన్నారు. విద్యా బోధనతో పాటు వత్తి విద్యా పరమైన కోర్సులు బోధించడం ద్వారా తమ కళాశాల పూర్వ విద్యార్థులు బహుళజాతి కంపెనీలలో ప్రతినిధులుగా అత్యధిక ప్యాకేజి అందుకుంటున్నారన్నారు. ఇటీవల ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు సాదించిన విద్యార్థులకు ఆయా కంపెనీలు పంపిణీ చేసిన ఉద్యోగ నియామక పత్రాలను ఎస్పీ అందజేశారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా జి తెలుగు సరిగమ విజేత చిన్నారి "వేద

వాగ్దేవి" పాటలు పాడి విద్యార్థులను అలరించగా కళాశాల విద్యార్థులు పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, పాశం కష్ణారావు, ఎస్ సురేష్ బాబు, ముద్దుల కోటేశ్వరరావు, ఇస్కెపల్లి కష్ణ కిషోర్, అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసేందుకు కృషి

ప్రజాశక్తి-విలేకరుల యంత్రాంగం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు సమగ్రంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెని క్రిస్టినా తెలిపారు. శనివారం వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా ఫిరంగిపురంలోని సెయింట్ పాల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వైయస్సార్ రైతు దినోత్సవం వరుసగా నాలుగో ఏడాది 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన రైతన్నలకు డా. వైయస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదల కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వ్యవసాయ మార్కెటింగ్, సహకార శాఖ బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ తో కలసి పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లాలో 2022 ఖరీఫ్ సీజన్లో పంటలు నష్టపోయిన 14542 రైతులకు సంబంధించి డా. వైయస్సార్ ఉచిత పంటల భీమా ద్వారా మంజూరు చేసిన పరిహారం రూ.4,16, 25,481 చెక్కును రైతులకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వ్యవసాయ మార్కెటింగ్, సహకార శాఖ బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం అందించారు. జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు , ఉద్యాన శాఖాధికారి రవీంద్ర, ఏపిఎంఐపి పీడీ వజ్రశ్రీ , ఏపిసిఎస్ఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ రాజ కుమారి, ఖాదీ బోర్డు డైరెక్టర్ సిహెచ్. అంజి రెడ్డి, ఫిరంగిపురం జెడ్పీటీసీ కత్తెరెనమ్మ , ప్రత్తిపాడు జెడ్పీటీసీ వి. కష్ణారెడ్డి , తాడికొండ తహశీల్దార్ పద్మనాభుడు , వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస రావు పాల్గొన్నారు. తెనాలిలో స్థానిక కొండవీటి సేవాసమితి ఆధ్వర్యంలో రణరంగచౌక్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం, కొండవీటి సేవాసమితి గౌరవాధ్యక్షులు పేరం సం జీవరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉడుముల చినబాలకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెని క్రిస్టినా,వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఫిరంగిపురంలో మండలంలోని ఫిరంగిపురం,వేములూరిపాడు రేపూడి అల్లంవారి పాలెం 113 తాళ్లూరు గ్రామాల్లో, ఫిరంగిపురం పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. 113 తాళ్లూరులో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. మండల కేంద్రం దుగ్గిరాలలో నిర్వహించిన వైయస్సార్ జయంతి ఉత్సవాలలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి పాల్గొన్నారు. రైలు పేటలోని వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. మంగళగిరి లోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో, మార్కెట్ యార్డ్ ఆవం ్ఇలో, కొత్త బస్టాండ్ సెంటర్‌లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆపో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం వైసిపి తాడేపల్లి మండల నాయకులు మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వడ్డేశ్వరం గ్రామ నాయకులు కత్తిక మల్లికార్జునరావు, ఇప్పటం వైసిపి గ్రామ నాయ కులు లచ్చి వెంకటేశ్వరరావు, తులసీదాస్, హరి ప్రసాద్ గౌడ్, గాజుల లక్ష్మీనారా యణ పాల్గొన్నారు. కుంచనపల్లి లో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు.ఏంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియాల రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం దళిత వాడలోని వైఎస్సార్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ నాయకులు అమర నాగయ్య, కూరపాటి సాంబిరెడ్డి, చాగంటి వెంకటరెడ్డి, బిరుదుగడ్డ విజయేందర్ రావు, సొసైటీ అధ్యక్షులు కమ్మిశెట్టి శివ నాగేశ్వరరావు, కళ్ళం వెంకటరెడ్డి, బుర్ర ముక్కు శివారెడ్డి, నల్లపు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు. **పల్నాడులో..** సంక్షేమ పథకాల రథ సారధి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శనివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి 74వ జన్మదిన వేడుకల సంబరాలను స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆయన అమరావతి బస్టాప్ వద్దనున్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో పార్టీ

నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు . గురజాల నియోజకవర్గం అభివద్ధి ధ్యేయంగా నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా పిడుగురాళ్లలో 1500 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. వైయస్సార్ జయంతి సందర్భంగా పట్టణంలోని వల్లెలగార్డెన్స్‌లో ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, సంయుక్త కలెక్టర్ శ్యాంప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలో 6,7,11,12 వార్డులలో రైల్వే గోడ కడుతున్నారని దీనివల్ల ఆయా అవార్డులోని ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని కలెక్టర్ స్పందించి ఆ వార్డులకు సంబంధించి రైల్వే ఫుడ్ పవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు పంట

నష్టం పరిహారం కింద 26 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని వరి,మిర్చి,పత్తి కంది పంటలకు పంట నష్టపరిహారం అందిస్తామని, గురజాల నియోజకవర్గంకు 4.5 కోట్ల రూపాయలు పరిహారం అందించబోతున్నట్లు చెప్పారు. అనంతరం సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాటాడారు. పల్నాడు జిల్లాకు పంట నష్టం ద్వారా 26 కోట్ల రూపాయల చెక్కును లబ్ధి దారులకు అందించారు. పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి జయాలుద్దీన్ తహశీల్దార్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. దాచేపల్లి మండలంఒని గామాలపాడు లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నరసరావుపేటలోని స్థానిక పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలోవైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. మండల కేంద్రమైన యడ్లపాడులో వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యజ్ఞేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సొలస రోడ్ లో ఉన్న వై ఎస్ ఆర్ విగ్రహానికి జాన్ సైదా పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మాచర్ల మండలం లో నాగులవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిఇకి ఘన నివాళులర్పించారు. మాచర్ల పట్టణంలోని బస్టాండ్ సెంటర్, రింగ్ రోడ్డు సెంటర్‌ల యందలి ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి నివాళులర్పించారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పెదనందిపాడులో, ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
ఆదివారం 9 జూలై 2023

ముఖ్యమంత్రి దృష్టికి ధర్మవరం సమస్య

ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

ప్రజాశక్తి-మంగళగిరి : ధర్మవరానికి చెందిన చేనేత వస్త్ర చిరు వ్యాపారులపై అత్యంత పాశవికంగా వ్యవహరించిన విజయవాడలోని వస్త్ర దుకాణం వ్యాపారి అవినాష్ గుప్తాపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి దష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. శనివారం మంగళగిరిలోని తన కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు ధర్మవరంలోని ఇరువురి చేనేత చిరు వ్యాపారులపై విజయవాడలోని వస్త్ర దుకాణం యజమాని పాశవిక చర్యలను తీవ్రంగా ఖండించారు. చేనేత వస్త్రాలకు సంబంధించి విజయవాడలోని వస్త్ర దుకాణం యజమాని అవినాష్ గుప్తా చెల్లని చెక్కు ఇచ్చారని డబ్బు బకాయిలు అడగటానికి వెళ్లిన చిరు వ్యాపారులు శశి, ఆనందలపై అవినాష్ గుప్తా దాడి చేసి మోకాళ్లపై డ్రాయర్లతో కూర్చోబెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. వస్త్ర దుకాణం యజమానుల నుంచి వసూలు చేసిన డబ్బులు తీసుకువెళ్లి కార్మికులకు ఇచ్చుకుంటారన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ప్రవర్తించిన వస్త్ర వ్యాపారి అవినాష్ గుప్తాను విజయవాడ నడిబొడ్డున ఒంటిమీద బట్టలు ఊడదీసి మహిళలచే దేహశుద్ధి చేయించాలన్నారు. ఇది రాజకీయ సమస్య కాదని సమాజంలో రాజ్యాంగము, పోలీసు వ్యవస్థ, న్యాయం అనేవి ఉన్నాయనేది కూడా లేకుండా బరితెగింపు చర్యలు పాల్పడ్డ అవినాష్ గుప్తాపై సెక్షన్ 307 నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

చేనేత వ్యాపారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-గుంటూరు : సత్య సాయి జిల్లా, ధర్మవరం చేనేత వ్యాపారులు శశి, ఆనంద్‌లపై అమానుష దాడి చేసిన విజయవాడ వస్త్ర వ్యాపారి అవినాష్ గుప్తాను తక్షణమే అరెస్ట్ చేయాలని గుంటూరు నగర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుర్రం చినవీరయ్య డిమాండ్ చేశారు.స్థానిక గుజ్జనగుండ్ల చేనేత భవనంలో జరిగిన నగర పద్మశాలి సంక్షేమ సంఘం సమావేశంలో అధ్యక్షులు చినవీరయ్య మాట్లాడుతూ చెమటోడ్చి తయారుచేసి చేనేత వస్త్రాలను అవినాష్ గుప్తాకు విక్రయించగా వారికి రావలసిన సొమ్మును అడిగినందుకు జులుం ప్రదర్శించి దారుణంగా హింసించారన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రామనాథం పరమేశ్వరరావు, మురుగుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి పడవల రఘురాం, కోశాధికారి అందే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపి సురేష్ ను సత్కరిస్తున్న దళిత, విద్యార్థి సంఘం నాయకులు

ఎంపి నందిగం సురేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి - తుళ్లూరు

గత ప్రభుత్వంలో 2017వ సంవత్సరంలో మాదిగలు తలపెట్టిన కురుక్షేత్ర మహాసభలో పాల్గొన్న మాదిగ, మాదిగ ఉపకులాల పై కక్షపూరితంగా బనాయించిన కేసుల ఎత్తి వేతకు కృషి చేసిన ఎంపి నందిగం సురేష్‌ను దళిత, విద్యార్థి సంఘం నాయకులు అభినందించారు. శనివారం ఉద్దండరాయుని పాలెంలో సురేష్‌ను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు పిడతల అభిషేక్, చిలువూరు నాగరాజు, పెందుర్తి సౌమ్య, నూతక్కి జోషి, పులి దాసు, పెరికే వరప్రసాద్, మాదిగాని గుర్నాథం, బేతపూడి సాంబయ్య, మల్లవరపు సుధారాణి, కొదమల కుమార్, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావు సురేష్‌ను కలిసి పూల మొక్కను అందజేశారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండలంలో విద్యారంగ అభివద్ధికి , విద్యార్థుల సమగ్ర అభివద్ధికి బదిలీ మరియు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు చేసిన సేవలు అభినందనీయమని కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కె ఎఫ్ కెనడీ పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో కాకుమాను మండలం నుండి 31 మంది ఉపాధ్యాయులు బదిలీ మరియు పదోన్నతి పొందిన సందర్భంగా ఈరోజు కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఉపాధ్యాయులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ తరపున నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు కాకుమాను మండలంలోని వివిధ పాఠశాలల్లో వారు పనిచేసిన కాలంలో విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 కెనడి మరియు ఎంఈఓ 2 కె విజయభాస్కర్ మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైనదని, ఉన్నతమైనదని పేర్కొన్నారు. అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు ప్రజల మనస్సులలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తెలిపారు. బదిలీ, పదోన్నతి పొందిన పాఠశాలలో కూడా అంకితభావంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా బదిలీ మరియు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను శాలువాలు, మెమెుంటోలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గేరా మోహనరావు, డి సాయికష్ణ, ఈ శ్రీనివాస్, కే సద్గుణరావు, టీ జే మేరీ, శీలం అంకారావు, సీతారామాంజనేయులు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలో కీర్తిశేషులు నిమ్మగడ్డ రత్న కిషోర్ జ్ఞాపకార్థం శనివారం నిర్వహించిన ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. దాదాపు 200 మందికి కంటి మరియు దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి, చెరుకుపల్లి మరియు సిబార్ దంత వైద్యశాల తక్కెళ్ళపాడు వారి సౌజన్యంతో గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలిని గాంధీ కొత్త గిరిధర్, గద్దె శ్రీనివాస్, జంపాల సుబ్బారావు, జంపాల శివ, చాగర్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని సిపిఐ ధర్నా

ప్రజాశక్తి-తెనాలి

కూరగాయల ధరలు చుక్కలనంటడంతో సామాన్యుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని సీపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శనివారం స్థానిక రత్నాటాకీస్ రైతు బజార్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాల ధరలను అదుపుచేయటంలో విఫలమయ్యాయన్నారు. కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయని, కనీసం పచ్చడి మెతుకులు కూడా తినలేని పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా టమోటా, పచ్చిమిర్చి ధర రోజురోజుకూ పైపైకి పోతుందన్నారు. రైతు బజార్ల ద్వారా టమోటా కేజి రూ.50కి అందిస్తున్న ప్రభుత్వం, మిగిలిని అన్న రకాల కూరగాయలు కూడా కొనుగోలు చేసి, సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్దినేని కిరణ్‌బాబు, టి.బాలస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, సిహెచ్ సాయితేజ, పి.నాగరాజు, కె.రవితేజ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించాలని కోరుతూ మంగళగిరిలో శనివారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, సిన్ని సత్యనారాయణ, జాలాది జాన్ బాబు, టి వెంకటేశ్వర్లు, పి జానీ, నందం బ్రహ్మేశ్వరరావు, గంజి వెంకయ్య పాల్గొన్నారు.

తెనాలిలో నిరసన

హమాలి మేస్త్రికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి దుగ్గిరాల : స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో అనారోగ్యానికి గురైన హమాలి మేస్త్రి నాగేశ్వర రావుకు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వైసిపి నాయకుల ద్వారా శనివారం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణీ, జడ్పిటిసి మేకతోటి అరుణ, సర్పంచ్ బాణావత్ ఖుషిబాయ్, యార్డు చైర్మన్ షేక్ బాజీ నగదు అందజేసిన వారిలో ఉన్నారు.

నాగులపాడులో డిబిఆర్‌సి సదస్సు

ప్రజాశక్తి- పెదనందిపాడు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి) ఆధ్వర్యంలో నాగులపాడు చెంచు కాలనీలోని స్థానిక పాఠశాలలో మహిళలకు ప్రభుత్వ పథకాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు అతిథిగా హాజరైన నాగులపాడు సచివాలయం సంక్షేమ కార్యదర్శి జగ్జీవన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తుందని, ప్రతి ఒక్క మహిళ ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని తమ కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని అన్నారు. కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో డిబిఆర్‌సి సమన్వయ కర్త వి భగవాన్ దాస్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని గద్దె ఉమా, డ్వాక్రా గ్రూపుల యానిమేటర్ సురేఖ, అంగన్వాడి టీచర్ రత్న పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌ను ఆదరించాలి : నారాయణమూర్తి

ప్రజాశక్తి-గుంటూరు

దశాబ్దాల పాటు కుటుంబంతో పాటు ప్రభుత్వానికి అనేక రూపాలుగా సహకరించిన సీనియర్ సిటిజన్స్‌ను సమాజం, ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంపరాల నారాయణమూర్తి పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023, 26 సంవత్సరాలకు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర, జిల్లా కార్యవర్గాల అభినందన సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బైసాని కైలాస్‌నాథ్ అధ్యక్షత వహించగా నారాయణమూర్తి మాట్లాడుతూ 2007 తల్లిదండ్రుల వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2011లో ఆమోదించిన నిబంధనల ప్రకారం గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో వృద్ధుల రక్షణ, పోషణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 18 శాతం ఉన్న వృద్ధుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కనపర్చాలని కోరారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్స్ జాతీయ ఉద్యమ నాయకులు సిహెచ్.పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో వృద్ధుల సంక్షేమం, రక్షణ చట్టాలు పటిష్టంగా అమలు చేసేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు శ్రద్ధ కనబరిచేలా ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష జనాభాకు తగ్గట్లు వృద్ధుల ఆశ్రమాలను, డేకేర్ సెంటర్లను, అనుబంధ కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి 275 కిలోమీటర్ల దూరం నెల్లూరు నుండి గుంటూరుకు సైకిల్‌పై వచ్చిన ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామచంద్రమూర్తి, మహిళా అధ్యక్షులురాలు కొండనిర్మల, ఎం వెంకటేశ్వరరావు, ఎఎంజి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణమూర్తి

కాట్రగడ్డ మధుసూదనరావు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధి వడ్డేశ్వరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వడ్డేశ్వరం చిన్న బుల్లి కోటయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న టిడిపి తాడేపల్లి మండల సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు శనివారం బుల్లి కోటయ్యను ఆసుపత్రిలో తెలుగుదేశం నాయకులతో కలిసి పరామర్శించారు. కోటయ్య ఆరోగ్య స్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, రూ. 7500 వైద్య ఖర్చులకు సహాయం అందజేశారు.వడ్డేశ్వరం గ్రామానికి చెందిన నాగయ్య ఇంటి నిర్మాణానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రత్నగిరినగర్ రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలి

- జిల్లా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ భావన్నారాయణ

ప్రజాశక్తి-గుంటూరు : గుజ్జనగుండ్ల- పలకలూరు మధ్యలోని రత్నగిరి కాలనీలో ప్రధాన రహదారి విస్తరణ పనులను వర్షాలు ఉధృతం కాకముందే పూర్తి చేసి, ప్రజల ఇక్కట్లను తొలగించాలని గుంటూరు జిల్లా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ ఎన్. భావన్నారాయణ ఒక ప్రకటనలో కోరారు. గుజ్జనగుండ్ల పలకలూరు రహదారి అనేక సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక ప్రజలు నానా యాతనలు పడుతున్నారన్నారు. ఇటీవల రోడ్డు నిర్మాణం పూర్తి చేశారని, కానీ రత్నగిరి కాలనీలోని రహదారిని విస్తరించి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించి అనేక నెలలు కావస్తుందన్నారు. పనులు పూర్తి కాకపోవటంతో వర్షాలు రాకతో రోడ్డు గుంతల మయమై వాహన చోదకులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున వర్షాలు పెరగక ముందే రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మత్స్య సంపదతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

మూడో విడతగా కృష్ణానదిలో 15 లక్షల చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే పిన్నెల్లి

ప్రజాశక్తి - విజయపురి సౌత్

నాగార్జునసాగర్ విజయపురిసౌత్‌లోని కృష్ణా నదిలో ఆంధ్రప్రదేశ్ మత్స్య శాఖ ఆధ్వర్య ంలో మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 15 లక్షల చేప పిల్లలను నీటిలో విడు దల చేశారు. 2023వ సంవత్సరంలో ఇది మూడో విడతగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి మాట్లాడుతూ చేప పిల్లలు విడుదల చేయడం మత్స్యకారులకు జీవనాధారానికి ఎంతో దోహద పడుతుందని, ప్రభుత్వం వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ సాయి మార్కొండరెడ్డి, జెడ్పిటిసి మల్లు స్వామి, వ్యవసాయ మండలి సలహా సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, ఎంపీపీ బూడిద శ్రీను, మత్స్యకారుల సంఘం ప్రెసిడెంట్ కారే ముసలయ్య, తంగిరాల రామిరెడ్డి, షేక్ మస్తాన్, మైలపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న సుబ్బారావు, ప్రిన్సిపాల్ తదితరులు

ఘనంగా ఎంబిటిఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గుంటూరు

నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో చదివి, ఎంతో గౌరవప్రదమైన పదవులు అలంకరించి, పదవీ విరమణ చేసిన వారు సైతం తాము చదివిన విద్యాసంస్థను, జ్ఞాపకాలను మర్చిపోకుండా వందలాది మంది కలుసుకొని వారి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ 1960లో ప్రారంభించిన ఈ కాలేజి 62 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎందరో ఇంజినీర్లను తయారు చేసి, అతి త్వరలో జాతీయ బోర్డుచే గుర్తింపు పొందబోతున్నట్లు చెప్పారు. అందుకు పూర్వ విద్యార్థుల అమూల్యమైన సహకారం చాలా అవసరమని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ బ్రాంచ్ 1965-68 బ్యాచ్ విద్యార్థి టి.సుబ్బారావు సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల ప్రగతిని కొనియాడారు. కళాశాలలో అడిటోరియం నిర్మాణానికి తగిన సహాయాన్ని అందిస్తామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి.వి.శేషగిరిరావు, కె.కృష్ణారావు, బి.శ్రీనివాసరెడ్డి, ఆర్.లక్ష్మయ్య, కె.రామారావు, పి.ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

ఎసిఎంఇ స్కూల్స్‌కు 'యర్లీ ఇయర్స్ ఎడ్యుకేషన్ సమ్మిట్' అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లక్ష్మీపురంలోని ఎసిఎంఇ కిడ్స్ స్కూల్‌కు 'యర్లీ ఇయర్స్ ఎడ్యుకేషన్ సమ్మిట్-2023' అవార్డు లభించింది. యర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ అండ్ లెర్నింగ్ అసోసియేషన్ (ఇసిడిఎల్ఎ) నిర్వహించిన సర్వేలో ఇండియాలోని బెస్ట్ 100 ప్రీ స్కూల్స్‌లో ఎసిఎంఇ స్థానం సంపాదించిందని స్కూల్ డైరెక్టర్లు నందమూరి సౌగంధ్‌కృష్ణ, నందమూర్తి దీప్తి తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యతోపాటు, బెస్ట్ ఇన్నోవేటివ్ ప్రీ స్కూల్‌గా గుర్తింపు పొందినట్లు చెప్పారు.

సిపిఎస్‌పై మాట తప్పిన ప్రభుత్వం

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతిపక్ష నేతగా ఒకటికి పది సార్లు తాను అధికారానికి వచ్చిన వారం రోజుల్లోపు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటనలు గుప్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా మభ్య పెట్టారని ఎపి సిపిఎస్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు బాజీ పఠాన్ అన్నారు. ఇటీవల తీసుకొచ్చిన జిపిఎస్ తమకు ఏమాత్రం సమర్థనీయం కాదని పాత పింఛన్ విధానాన్ని ఆమోదించకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న బాజీపఠాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు అన్ని ఉద్యోగ సంఘాల సమన్వయంతో ఆందోళనలు సాగిస్తున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయమన్నారు. కేరళ, రాజస్థాన్, పంజాబ్, కర్ణాటక, తదితర రాష్ట్రాలు ఇటీవల పాత (ఓ పి ఎస్) పింఛన్ విధానానికి ఆమోదం తెలిపి అమలు చేస్తున్నాయన్నారు.జనసేన రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగుల

ధర్నాకు మద్దతు తెలిపి, పాల్గొన్న జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్

న్యాయమైన కోర్కెను తమ పార్టీ బలపరుస్తున్నదని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఓపిఎస్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ ఎన్జీవో నాయకులు మూర్తి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఏపీటీఎఫ్ నాయకులు బసవలింగారావు, మేకల బాబురావు, ఎస్టియు నాయకులు గేరా మోహన్‌రావు తదితరులు ధర్నాకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కల్పన, ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉభేదుల్లా బేగ్ పాల్గొన్నారు.

టిడిపిలో 'షోకాజ్' అలజడి

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాల టిడిపిలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. పలు నియోజకవర్గాల్లో నెలకొన్న గ్రూపు విభేధాలు అధిష్టానంకు ఇబ్బందికరంగా మారాయి. తాజాగా రియల్టర్ భాష్యం ప్రవీణ్ చిలకలూరిపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై పార్టీ అధిష్టానం కన్నెర్ర చేసింది. ప్రవీణ్‌కు షోకాజ్ నోటీసుజారీ చేసింది.గతేడాది ఒంగోలులో మహానాడు సందర్భంగా వేలాది మందికి ఆహారపానియాలు అందించడం, పార్టీకి ప్రతి ఏటా భారీగా విరాళాలు ఇవ్వడం, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలన్న తాపత్రయంతో గుంటూరు, చిలకలూరిపేటలో సేవా కార్యక్రమాల పేరుతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నిస్తున్నారు. గుంటూరులో సేవా కార్యకలాపాల్లో పాల్గొన్న ప్పుడు మాట్లాడని నాయకులు చిలకలూరి పేటలో చేసినప్పుడు మాత్రమే ఎందుకు మాట్లాడుతున్నారని పార్టీ కార్యకర్తలు శనివారం సోషల్ మీడియా వేదికగా పార్టీ నాయకత్వంపై ప్రశ్నలు వర్షం కురిపించారు. సేవా కార్యక్రమాలు చేస్తే షోకాజ్ నోటీసులు ఇస్తారా అని టిడిపి సోషల్ మీడియాలో అధిష్టానంపైనే కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జిలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారికి ఇవ్వని షోకాజ్ నోటీసులు ప్రవీణ్‌కే ఎందుకు ఇచ్చారని పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అండదండలతోనే ప్రవీణ్ పనిచేస్తున్నారు. తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసులపై చర్చించడానికి భాష్యం ప్రవీణ్ నెల్లూరుజిల్లా పాదయాత్రలో ఉన్న లోకేష్‌ను కలిసేందుకు శనివారం వెళ్లారు. కొత్త వారికి అవకాశం ఇవ్వాలని లోకేష్ చేస్తున్న ప్రయత్నాలకు పార్టీలోని సీనియర్‌లు అడ్డుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. 2014లో ఓడిపోయిన తరువాత చాలా కాలం పార్టీకి దూరంగా ఉన్న వారం ఎన్నికలకు ఏడాది ముందు మళ్లీ హడావుడి చేస్తున్నారన్న విమర్శ పార్టీలోనే ప్రభలంగా ఉంది. 2014 నుంచి 2019వరకు ఎమ్మెల్యేలుగా ఉన్న మాజీలను సమర్ధించాలో... పార్టీలోకి కొత్తవారిని ఆహ్వానించాలో తెలియక అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా సత్తెనపల్లి, గురజాల, చిలకలూరి పేట, తాడికొండ, గుంటూరు పశ్చిమ నియోజ కవర్గాల్లో బహునాయకత్వం పెరుగుతోంది. గుంటూరు తూర్పులో కూడా మైనార్టీలకు కాకుండా ఇతరులకు అవకాశం ఉంటుందని పలువురు నేతలు ఈనియోజకవర్గంపై కూడా ఒక కన్నేసి ఉంచారు. సత్తెనపల్లిలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు ఇన్‌ఛార్జి పదవి ఇచ్చిన తరువాత కోడెల శివరాం పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఆయన ప్రస్తుతం 'ఇంటింటికి కోడెల' నినాదంతో గ్రామాల్లో పర్యటించారు. గురజాల నియోజకవర్గంలో చింతలపూడి శ్రీనివాసరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు బ్రహ్మం తదితరులు నియోజకవర్గం ఇన్‌ఛార్జి యరతిపతినేని శ్రీనివాసరావుకు వ్యతిరేకంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తు న్నారు. తాడికొండలో జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్‌కు వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో అనేక మంది పావులుకదుపుతున్నారు.వీరిలో రాజధాని ఉద్యమంలో కీలక భూమిక పోషిస్తున్న వారు అనేక మంది ఉన్నారు. టిడిపిలో రాయపాటి వర్గం బహిరంగంగానే శ్రావణ్‌కు వ్యతిరేకంగా తోకల రాజవర్ధన్‌ను సమర్ధించడం వివాదస్పదంగా మారింది. గుంటూరు పశ్చిమలో ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర కు వ్యతిరేకంగా అనేక మంది పావులు కదుపు తున్నారు. ఎన్ఆర్ఐ ఉయ్యూరు శ్రీనివాసరావు ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలా పలు నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలకు భిన్నంగా తాము ఎంపిక చేసుకున్న వేదికల నుంచి నేరుగా ఎన్నికలలో అభ్యర్థులుగా రంగ ప్రవేశం చేయాలని యోచిస్తున్నారు.

సందడిగా విజ్ఞాన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-గుంటూరు

ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటుంబ పరిస్థితుల వరకు పలకరింపులు... పులకరింతలతో విజ్ఞాన్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సందడికి వేదికయ్యింది. 1997 నుండి 2022 వరకూ 25 బ్యాచ్‌ల విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో శనివారం హైదరాబాద్, కొండాపురంలోని విజ్ఞాన్స్ వరల్డ్‌వన్ స్కూలు ప్రాంగణంలో కలిశారు. నాడు పాఠాలు బోధించిన అధ్యాపకుల్ని కలుసుకున్నారు. యూనివర్సిటీలో చదివిన రోజులను గుర్తు చేసుకుని ప్రతిఒక్కరూ కొత్త అనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని, జీవితంలో మీరందరూ వత్తిపరంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విజ్ఞాన్స్ వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రారంభించిన మొదటి రోజుల్లో అనుమతులు లభించక ఇబ్బంది పడుతున్నప్పటికీ, అనుమతులు తీసుకువస్తారనే నమ్మకం ఉంచి చదువులు కొనసాగించిన మొదటి బ్యాచ్ విద్యార్థు లందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వర్సిటీ అనతికాలంలోనే ప్రతిష్టాత్మకమైన నాక్ ఏం గ్రేడ్ , ఎన్ఐఆర్ఎఫ్‌లో 75వ ర్యాంక్, ఎన్‌బీఏ, క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో డైమండ్ రేటింగ్ వంటి అక్రిడిటేషన్లు సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ కూచి, ప్రముఖ సినీ డైరక్టర్ అనిల్ రావిపూడి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని ప్రారంబిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య, ఎంపి తదితరులు

పూర్వ విద్యార్థులతో లావు రత్తయ్య, తదితరులు